ఆలయ ఉద్యోగులపై చర్యలు

మల్యాల, అక్టోబర్28: కొండగట్టు అంజన్న ఆలయంలో సెక్యూరిటీగార్డుల వేతనాలు నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేయడంతో అప్పటి కలెక్టర్ యాస్మిన్‌బాషా మెమోలు జారీ చేశారు. ఉద్యోగులు ఇచ్చిన వివరణతో సంతృప్తి చెందని కలెక్టర్ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్‌కు నివేదించారు. ఈ క్రమంలోనే పూర్తిస్థాయి విచారణ చేపట్టిన అధికారులు ఇద్దరు పర్యవేక్షకులపై చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో కొండగట్టులో పనిచేసి ఇటీవలే బదిలీపై వెళ్లిన ఓ పర్యవేక్షకుడికి రెండు ఇంక్రిమెంట్లు, కొండగట్టులో ప్రస్తుతం పని చేస్తున్న మరో పర్యవేక్షకుడికి వార్షిక ఇంక్రిమెంట్లలో కోత విధించినట్లు ఈవో రామకృష్ణారావు తెలిపారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

● ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ● పలు గ్రామాల్లో కేంద్రాలు ప్రారంభం



పెగడపల్లి: నంచర్లలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి, అక్టోబర్28: రైతులకు ఇబ్బందులేకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ నిర్వాహకులకు సూచించారు. సోమవారం ఆయన నంచర్లలో సహకారం సంఘం, బతికపల్లి, రాములపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, మాట్లాడారు. రైతులు ధాన్యం తేమ వచ్చిన తర్వాతనే కేంద్రాలకు వడ్లు తరలించాలన్నారు. అంతకుముందు కీచులాటపల్లి నుంచి ధర్మారం మండలం మల్లాపూర్ వరకు సీఆర్‌ఆర్ నిధులు రూ.10కోట్లతో చేపట్టనున్న పంచాయతీరాజ్ రోడ్డును పరిశీంచారు. ఇక్కడ నంచర్ల విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, సెర్ప్ ఏపీఎం సమత, ఆర్ఐ జమున, సహకార రిజిస్ట్రార్ మల్లేశం, పీఆర్ డీఈ అశ్విన్, మాజీ జడ్పీటీసీ శోభారాణి, పార్టీ మండలాధ్యక్షుడు రాములగౌడ్, నాయకులు రవీందర్, లక్ష్మీనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులు, స్వామి, రవినాయక్, అంజయ్య, తిరుపతి, శ్రీనివాస్, కిషన్, కృష్ణహరి, మహేందర్, సత్తిరెడ్డి, రాజ్‌కుమార్, హరిగోపాల్, తదితరులు ఉన్నారు.

మల్లాపూర్, అక్టోబర్ 28: పాతదాంరాజ్‌పల్లి, కొత్తదాంరాజ్‌పల్లి, మల్లాపూర్‌లో కోనుగోలు కేంద్రాలను మల్లాపూర్ పీఏసీఎస్ చైర్మన్ వేంపేట నర్సారెడ్డి, ఏంఎసీ చైర్పర్సన్ అంతడ్పుల పుష్పలత ప్రారంభించారు. ఇక్కడ సీఈవో పాదం భూమేశ్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు పూండ్ర లక్ష్మారెడ్డి, నల్ల రాజరెడ్డి, ఎడ్ల కాశీరాం, నిగ రాజం, ఏఎంసీ డైరెక్టర్లు నూతిపల్లి రాజం, బీ రాధ ఉన్నారు.

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 28: మెట్లచిట్టాపూర్, ఎస్సార్‌తండాలో కొనుగోలు కేంద్రాలను జిల్లా సహకార అధికారి, మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, ఆత్మకూర్, ఆత్మనగర్‌లోని కేంద్రాలను ఏవో దీపిక ప్రారంభించారు. ఇక్కడ సెర్ప్ ఏపీఎం విమోచన, సీసీలు శ్రీనివాస్, అశోక్ ఉన్నారు.

జగిత్యాల రూరల్, అక్టోబర్ 28: పొలాస, బాలపెల్లి, పొరండ్ల, జాబితాపూర్, నర్సింగపూర్ కొనుగోలు కేంద్రాలను జిల్లా సహకార అధికారి మనోజ్‌కుమార్, జగిత్యాల పీఏసీఎస్ చైర్మన్ పత్తిరెడ్డి మైపాల్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఇక్కడ డైరెక్టర్లు పోచమల్లు, రాజవ్వలక్ష్మారెఎడ్డి, దేవమ్మ, లక్ష్మీనర్సయ్య, నాయకులు రాంశంకర్, సత్తన్న, నరేశ్, గంగారెడ్డి, గంగారాం, రాజిరెడ్డి, కార్యదర్శి వేణు ఉన్నారు.

మేడిపల్లి, అక్టోబర్ 28: కాచారం, వల్లంపల్లి, దమ్మన్నపేట భీమారం మండలం వెంకట్రావుపేటలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేకాధికారి సురేందర్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. ఇక్కడ ఏపీఎం గట్ల అశోక్, ఏఈవో సురేందర్‌నాయక్, జీపీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, మాజీ సర్పంచులు చిట్యాల సురేశ్, సుధవేని భూమేశ్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఏనుగు రమేశ్‌రెడ్డి, సీసీలు, వీవో అధ్యక్షులు, వీవోఏలు, రైతులు, తదితరులు ఉన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

● కలెక్టర్ బీ సత్యప్రసాద్ ● ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు ఐక్యవేదిక సంఘం నాయకులు

జగిత్యాల రూరల్, అక్టోబర్28: ప్రజావాణికి వచ్చే అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి.. క్షేత్ర స్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను అదనపు కలెక్టర్లు పీ రాంబాబు, గౌతమ్‌రెడ్డితో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు శాఖలవారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 31ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఇక్కడ ఆర్డీవో లు మధుసూదన్, శ్రీనివా స్, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, ఆయాశాఖల అధికారులు ఉన్నారు.

రూ.500 బోనస్ ఇవాలి

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అన్ని రకాల వడ్లకు ₹500బోనస్ ఇవ్వాలని రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టర్ బీ సత్యప్రసాద్‌కి ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. కేంద్రాల్లో ధాన్యం తూకం వేసిన వెంటనే రసీదు ఇవ్వాలన్నారు. తేమ, తప్ప, తాలు పేరుతో కోతలు లేకుండా చూడాలన్నారు. ఇక్కడ రైతు సంఘం నాయకుడు పన్నాల తిరుపతిరెడ్డి, చెరుకు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి, బందెల మల్లన్న, వేముల కర్ణాకర్ రెడ్డి, కంది బుచ్చి రెడ్డి, అయిలనేని సాగర్‌రావు, కొట్టాల మోహన్‌రెడ్డి, కర్నె రాజేందర్, పాపన్న, సోమిరెడ్డి బుచ్చిరెడ్డి, మ్యాకల మల్లేశ్‌యాదవ్, బద్దం మహేందర్‌రెడ్డి, కోల నారాయణ ఉన్నారు.

అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నరు..

బుగ్గారం మండలం గోపులాపూర్ వైన్స్‌లో మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నారని, కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, ఎక్సైజ్ అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. వెంటనే అధికారులు స్పందించి మద్యం లైసెన్స్ రద్దు చేయాలన్నారు. లైసెన్స్‌దారుడు, లీజుకు తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

చిట్టీలు కట్టి మోసపోయాం

జిల్లా కేంద్రంలోని అక్షర చిట్‌ఫండ్‌లో చిట్టీలు కట్టి మోసపోయామని బాధితులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. చిట్‌ఫండ్ మేనేజర్ వంగల తిరుపతి బాధితుల నుంచి రూ.లక్ష నుంచి రూ.10లక్షల వరకు చిట్టీలు కట్టించుకున్నాడు. తీరా డబ్బులు చెల్లించే సమయం వచ్చేసరికి బ్రాంచ్ ఎత్తివేశాడని వాపోయారు. జిల్లాలో సుమారు 1,500 మంది అక్షర చిట్ ఫండ్ బాధితులం ఉన్నామని, తాము కట్టిన డబ్బులు తిరిగి ఇప్పించాలని కోరారు.

మా భూమి ఇప్పించండి

మెట్‌పల్లి మండలం బండలింగాపూర్‌లో గీత పారిశ్రామిక సహకార సంఘానికి చెందిన మూడెకరాల భూమిని కొందరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వెంటనే ఆ స్థలాన్ని తిరిగి ఇప్పించాలని గౌడ కులస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అధికారులు చొరవ తీసుకుని తగిన న్యాయం చేయాలని కోరారు.

గోపులాపూర్ వైన్స్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్న గ్రామస్తులు

అక్షర చిట్‌ఫండ్ డబ్బులు ఇప్పించాలని కోరుతూ కలెక్టరేట్‌కు తరలివచ్చిన బాధితులు

గీత పారిశ్రామిక సహకార సంఘ భూమిని ఇప్పించాలని వినతి ఇచ్చేందుకు వచ్చిన బండలింగాపూర్ గ్రామస్తులు

కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలి

మల్లాపూర్, అక్టోబర్ 28: వరి ధాన్యం కోనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని డీసీవో మనోజ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ముత్యంపేటలోని పీఏసీఎస్ కార్యా లయంలో మల్లాపూర్, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం మండలాల సహకార సంఘాల సీఈవోలు, సెంటర్ల ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీవో మాట్లాడుతూ, కోనుగోలు కేంద్రాలను ప్రతి రోజూ సందర్శించి కోనుగోళ్ల ప్రక్రియను వేగవంతంగా నడిపించాలని, నిబంధనలకు మేరకు కోనుగోళ్లు, ధాన్యం తరలింపు, రైతులకు డబ్బుల చెల్లింపులు వేగవంతం చేయాలని సూచించారు. ఇక్కడ క్లస్టర్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ నిజాముద్దీన్, ఖలీం, సీఈవోలు, సెంటర్ల ఇన్‌చార్జిలు ఉన్నారు.

హనుమాన్ విగ్రహాన్ని ధ్వంసం చేశారని ధర్నా

సారంగాపూర్, అక్టోబర్28: బీర్‌పూర్ మండలంలోని ఘాట్ రోడ్డు పక్కన ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమాన్ వద్ద హనుమాన్ విగ్రహం ధ్వంసమైంది. ధ్వంసమైన విగ్రహం కొద్ది దూరంలో రోడ్డు పక్కన చెట్లల్లో పడేసి ఉండడంతో అనుమానంతో నాయకులు, గ్రామస్తులు, ఆలయ అర్చకులు ధర్నా నిర్వహించారు. ఈ ఘటనపై ఆలయ అర్చకుడు వొద్దిపర్తి సంతోషాచార్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి, బీర్‌పూర్ ఎస్ఐ కుమారస్వామి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఢీకొనడంతోనే విగ్రహం ధ్వంసమైందని పోలీసులు నిర్ధరించారు. బీర్‌పూర్‌కు చెందిన అల్లెపు సిద్దార్థ్ ఆదివారం సాయంత్రం ట్రాక్టర్‌ను నడుపుతుండగా, కమాన్ సమీపంలో టైర్ పంచర్ కావడంతో ట్రాక్టర్ అదుపుతప్పి హనుమాన్ విగ్రహానికి ఢీకొనడంతో ధ్వంసమైందని సీఐ చెప్పారు. సిద్ధార్థ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. విగ్రహం ధ్వంసమైన స్థానంలో పునప్రతిష్ఠకు ఈవో శ్రీనివాస్, అర్చకులు ఏర్పాట్లు చేపట్టారు. ఎవరైనా ఈ ఘటనపై తప్పుడు కథనాలు ప్రచారం చేసినా, వక్రీకరించి సోషల్ మీడియాల్లో పోస్టులు పెట్టినా చర్యలు తీసుకుంటామని జగిత్యాల రూరల్ సీఐ హెచ్చరించారు. కాగా, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి భోగ శ్రావణి ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు.

వివరాలు తెలుసుకుంటున్న జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి

అదనపు కలెక్టర్‌గా బీఎస్ లత

అదనపు కలెక్టర్ బీఎస్ లత

జగిత్యాల/జగిత్యాల కలెక్టరేట్, అక్టోబర్ 28: జిల్లా అదనపు కలెక్టర్‌గా (రెవెన్యూ)బీఎస్ లతను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇది వరకు ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న రాంబాబును సూర్యాపేటకు, సూర్యాపేట అదనపు కలెక్టర్ బీఎస్ లతను జగిత్యాలకు బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నది. కాగా బీఎస్ లత గతంలోనూ జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేశారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా: మంత్రి దుద్దిళ్ల

గంగారెడ్డి కుటుంబీకులను పరామర్శిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

జగిత్యాల రూరల్, అక్టోబర్ 28: అధైర్యపడొద్దు.. ప్రభుత్వపరంగా అన్నివిధాలా అండగా ఉంటామని కాంగ్రెస్ సీనియర్ నేత మారు గంగారెడ్డి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు భరోసానిచ్చారు. సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు గంగారెడ్డి ఇటీవల హత్యకు గురికావడంతో సోమవారం ఆయన జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్‌లో బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఠాకూర్‌తో కలిసి పరామర్శించారు. ఇక్కడ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, కొత్త మోహన్, గాజంగి నందయ్య, జిల్లా గంగాధర్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే సత్యం

జగిత్యాల కలెక్టరేట్, అక్టోబర్ 28: రైతులు దళారులకు వరి ధాన్యం విక్రయించి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి మద్దతు ధర పొందాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం సూచించారు. కొడిమ్యాల మండలం పూడూర్, కోనాపూర్, సూరంపేట గ్రామాల్లో ఐకేపీ, ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించి, మాట్లాడారు. కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఇక్కడ కాంగ్రెస్ కొడిమ్యాల మండలాధ్యక్షుడు చిలువేరి నారాయణగౌడ్, పీసీసీ సభ్యులు గోగూరి మహిపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బండ రవీందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ గడ్డం జీవన్‌రెడ్డి, వైస్ చైర్మన్ సావనపెల్లి రమేశ్, కడారి మల్లేశం, భూషన్‌రెడ్డి, అయిలయ్య, రాజమల్లు, చంద్రమోహన్‌రెడ్డి, దూమాల నర్సయ్య, దాసరి లక్ష్మణ్, గగులోత్ వినోద్, బోజ్యనాయక్, అజయ్, కవ్వం మధు, శ్రావణ్, గణేశ్, మహేశ్, మ్యాక రమేశ్, గోల్కొండ రాజు ఉన్నారు.

సారంగాపూర్, అక్టోబర్ 28: మండల కేంద్రంతోపాటు అర్పల్లిలో ఐకేపీ, డీసీఎంఎస్ ఆధ్వర్యంలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించారు. ఇక్కడ జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, ఏపీఎం రాజయ్య, తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

సారంగాపూర్, అక్టోబర్ 28: కోనాపూర్ గ్రామానికి చెందిన అర్ధవేని మధు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. మధు కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. సౌత్‌జోన్ తరపున జాతీయ స్థాయిలో ఎంపిక కావడంపై సోమవారం గ్రామస్తులు, పలువురు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ..

జగిత్యాల, అక్టోబర్ 28: హైదరాబాద్‌లోని చెంగిచెర్లలో ఈ నెల 29 నుంచి 31 వరకు జరిగే రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీకి చెందిన విద్యార్థిని ఎం అనుహ్య (తొమ్మిదోతరగతి) ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్‌రావు అభినందించారు. ఇక్కడ డైరెక్టర్లు శ్రీధర్‌రావు, మౌనికరావు, అజిత, రజిత ఉన్నారు.

బీటులో దినుసుల కొనుగోలు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 28: జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం మక్కలు క్వింటాల్‌కు కనిష్ట ధర ₹1,850, గరిష్ట ధర ₹2,501 చొప్పున పలికిందని మార్కెట్ కార్యదర్శి టీ రాజశేఖర్ తెలిపారు. అదేవిధంగా ఎంటీయూ 1010 రకం వరి ధాన్యానికి ₹1,831 నుంచి ₹1,965, జేఎస్ఆర్ రకం వరి ధాన్యానికి ₹2,311 నుంచి ₹2,711 చొప్పున ధరలు లభించాయన్నారు.

ఐదు రోజులు మార్కెట్ యార్డుకు సెలవు

దీపావళి సందర్భంగా అడ్డి, ఖరీదుదారుల అభ్యర్థన మేరకు ఈ నెల 30 నుంచి నవంబర్ 3వరకు మార్కెట్‌యార్డుకు సెలవు ప్రకటిస్తున్న మార్కెట్ యార్డు కార్యదర్శి రాజశేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తిరిగి నవంబర్ 4నుంచి యథావిధిగా కొనుగోళ్లు చేపడుతామన్నారు. రైతులు నేరుగా మార్కెట్‌యార్డులోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.

నేషనల్ అడ్వెంచర్ క్యాంపులో మనోళ్లు

జగిత్యాల టవర్ సర్కిల్, అక్టోబర్ 28: హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో రీజినల్ మౌంటనీరింగ్ సెంటర్లో జరుగుతున్న జాతీయ సాహస శిబిరం(నేషనల్ అడ్వెంచర్ క్యాంప్) శిక్షణలో శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కళాశాలల నుంచి 10 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు. జిల్లాకు చెందిన కాంటిన్జెంట్ డాక్టర్ పడాల తిరుపతి ఆధ్వర్యంలో శిక్షణ తీసుకున్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ అలైడ్ స్పోర్ట్స్‌లో భాగంగా సిల్వర్ ఓక్ వృక్షాలపై అధిరోహణం, అధ్యారోహణం చేయించారు.

యోగా ధ్యానంతో ఏకాగ్రత

జగిత్యాల రూరల్, అక్టోబర్ 28: యోగా, ధ్యానం ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత పెంపొందుతుందని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సెక్రటరీ మంచాల కృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హార్ట్ ఫుల్ నెస్ ఫౌండేషన్, రెడ్ క్రాస్ సొసైటీ, ఎన్ ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బాలికలకు ఐదు రోజులపాటు యోగా, ధ్యానం శిక్షణ తరగతులను సోమవారం ప్రారంభించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో టీషర్టులు, క్యాప్‌లను వలంటీర్లకు పంపిణీ చేశారు. ఇక్కడ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ తిరుపతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి తిరుపతిరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

పెట్రోల్ బంక్ ప్రారంభం

సారంగాపూర్, అక్టోబర్28: బీర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రం శివారులో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌ను పీఏసీఎస్ చైర్మన్, జిల్లా కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు సోమవారం పునఃప్రారంభించారు. ఇక్కడ వైస్ చైర్మన్ ఊరడి కొమురెల్లి, సీఈవో అయ్యోరి తిరుపతి, వంగపెల్లి కృష్ణారావు, కొల్వాయి విండో చైర్మన్ నవీన్‌రావు, సహకార సంఘ సభ్యులు ఉన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

జగిత్యాల టౌన్, అక్టోబర్28: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను (కరువు భత్యం) వెంటనే విడుదల చేయాలని తపస్ రాష్ట్ర సహాధ్యక్షుడు అయిల్నేని నరేందర్‌రావు, జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య డిమాండ్ చేశారు. తపస్ రాష్ట్రశాఖ పిలుపు మేరకు జగిత్యాల పట్టణ, మండలశాఖల ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జగిత్యాల అర్బన్ మండల తహసీల్దార్ రామ్మోహన్, రూరల్ డిప్యూటీ తహసీల్దార్ కార్తిక్‌రెడ్డికి వినతిపత్రాలు అందించారు. ఇక్కడ తపస్ జగిత్యాల పట్టణ, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజేందర్, రామకృష్ణ, రాజేశ్వర్, రమేశ్, మహిపాల్‌రెడ్డి, జీవీ రామకృష్ణ, రాజశేఖర్‌శర్మ, దేవరకొండ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

సారంగాపూర్, అక్టోబర్28: పెండింగ్‌లో ఉన్న డీఏలు, మెడికల్ బిల్లులు, పీఆర్సీలు విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యా య సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం సారంగాపూర్, బీర్‌పూర్ మండల తహసీల్ కార్యాలయాల్లో తహసీల్దార్లకు టీపీయుఎస్ మండలశాఖల ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు. ఇక్కడ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా నేతలు, తదితరులు ఉన్నారు.

మెట్‌పల్లి, అక్టోబర్28: పెండింగ్ బిల్లులు, చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మెట్‌పల్లి తహసీల్ కార్యాలయం ఎదుట తపస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ధర్నా చేశారు. తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ రాజ్‌మహ్మద్‌కు అందజేశారు. ఇక్కడ రాష్ట్ర నేతలు లింబగిరి స్వా మి, అంకతి లింగారెడ్డి, ర్యాగల్ల మహేశ్, మండలాధ్యక్షుడు నర్సింహాచారి, ప్రధాన కార్యదర్శి మహేశ్, జయేందర్, మనోజ్, రాజ్‌కుమార్, సతీశ్, శ్యామ్, కార్తీక్, తదితరులు ఉన్నారు.

రాయికల్, అక్టోబర్ 28: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి తహసీల్దార్ ఖయ్యూంకు వినతి పత్రం సమర్పించారు. ఇక్కడ తపస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు చెరుకు మహేశ్వర శర్మ, వేముల మధు, మండలాధ్యక్షుడు కొండూరు రజినీకాంత్, ప్రధాన కార్యదర్శి రాచర్ల శ్రీనివాస్, నాయకులు గట్టు రమేశ్, నర్సయ్య, ప్రశాంత్, పారిపెల్లి గంగాధర్, పుర్రె రమేశ్, తదితరులు ఉన్నారు.

బకాయిలు విడుదల చేయాలి

కోరుట్ల, అక్టోబర్ 28: పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మాడవేని సునీల్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సుమారు ₹7,500 కోట్లకు పైగా బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాదని ఆరోపించారు. ఇక్కడ నగర ఉపాధ్యక్షులు మణిదీప్, మనీశ్, నగర సంయుక్త కార్యదర్శి పవన్, సాయి బ్రహ్మ ఉన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

మెట్‌పల్లి, అక్టోబర్ 28: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ మోహన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చైర్‌పర్సన్ రాణవేని సుజాత అధ్యక్షతన ఉదయం 11గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి

జగిత్యాల, అక్టోబర్ 28: పెండింగ్ వేతనాలు చెల్లించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అదనపు కలెక్టర్‌కు గ్రామ పంచాయతీ, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఇక్కడ జీపీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి పులి మల్లేశం, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు గంగమ్మ, జిల్లా కార్యదర్శి వీ వెంకటాచారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మల్యాల సురేశ్, జిల్లా నాయకుడు రాజేందర్, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు రాజవ్వ, మల్లవ్వ, రాజమణి, సుజాత, మల్లీశ్వరి, ఈశ్వరవ్వ, సువర్ణ, రాజు ఉన్నారు.

పీఆర్సీ కమిటీ రిపోర్టు అమలు చేయాలి

మేడిపల్లి, అక్టోబర్ 28: పీఆర్సీ కమిటీ రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని టీపీయూఎస్ మండలాధ్యక్షుడు సందెల మల్హార్ రావు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల మూడు అంశాలు ప్రభుత్వం పరిష్కరించాలని మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ వసంతకు వినతి పత్రం అందజేశారు. బకాయి పడిన నాలుగు డీఏలను విడుదల చేయకుంటే నవంబర్ 23న హైదరాబాద్‌లో ధర్మాగ్రహ దీక్ష చేపడుతామన్నారు. ఇక్కడ మండల ప్రధాన కార్యదర్శి కే మునీందర్, సంఘం బాధ్యులు ఆర్ శ్రీధర్, అశ